ASBL
SPRINGS LIVE AHEAD

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూన్, 2025 సంపుటి 15 , సంచిక 1

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL
SPRINGS LIVE AHEAD




ASBL
LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
₹2.4 Cr
ONWARDS
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

15th ANNIVERSARY

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

15th ANNIVERSARY

జూన్, 2025 సంపుటి 15 , సంచిక 1

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని మోదీ 4వ పేజీలో...




మిస్ వరల్డ్ 2025గా మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాత 8వ పేజీలో...



సింగపూర్ లో వైభవంగా వాసవి జయంతి 14వ పేజీలో...



బే ఏరియా లో తారక రాముని 102వ జయంతి మరియు మినీ మహానాడు సందడి 14వ పేజీలో...




ఘనంగా జరిగిన అక్కినేని అఖిల్, జైనాబ్ వివాహం 17వ పేజీలో...




ధిమ్‌తానా 2025 ఆస్టిన్ ప్రాంతీయ ప్రిలిమినరీలు ఘనంగాముగిసాయి 13వ పేజీలో...

# చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని మోదీ



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఈ బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ వంతెన నిర్మాణం చేశారు. దీనిని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నిర్మించారు. వాస్తవానికి ఈ చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవుతో కలిగి ఉంది. దీని వల్ల జమ్మూ-శ్రీనగర్ మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. అనంతరం ఉధంపూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయ్యింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

ఈ రైలు వంతెనను ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీర్‌ఎల్) ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. కశ్మీర్ లోయను మిగతా భారతదేశంతో ఈ బ్రిడ్జి కలుపుతుంది. కట్రా నుంచి శ్రీనగర్ వరకు నడిచే వందేభారత్ రైలుకు ప్రధాని జెండా ఊపడం ద్వారా దీనిని ప్రారంభించారు. ఈ ఆర్చి స్టీల్ బ్రిడ్జి పొడవు 1351 మీటర్లు. ఈ సందర్భంగా ప్రధాని అంజీ నదిపై నిర్మించిన తొలి రైల్వే కేబుల్ వంతెన అంజీ కేబుల్ బ్రిడ్జిని, 46 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను, మరో వందేభారత్ రైలు సర్వీసును ప్రారంభించారు. చినాబ్ వంతెన నిర్మాణాన్ని చేపట్టిన ఇంజినీర్ల బృందంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గాలి మాధవీలత సభ్యురాలిగా ఉన్నారు. గత 17 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికే ఆమె అంకితమయ్యారు. ప్రకాశం జిల్లా ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గంలోని ఏడుగుండ్లపాడు గ్రామానికి చెందిన గాలి మాధవీలత ప్రస్తుతం బెంగళూరులోని ఐఐఎససీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.




# అభివృద్ధికోసం మనం కలిసికట్టుగా పని చేద్దాం...నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీలో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి 10వ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి తన ప్రసంగంలో కేంద్రం, రాష్ట్రాలను 'టీమిండియా'గా అభివర్ణించారు. అవి కలసికట్టుగా పని చేస్తే ఏ అభివృద్ధి లక్ష్యమూ అసాధ్యం కాబోదని ధీమా వెలిబుచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీ-యుడి కల అని అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశప్రజల ఆకాంక్ష. మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని



పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

వికసిత భారత్ - 2047 థీమ్‌తో ఈ భేటీ సాగిందని, 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు భేటీలో పాల్గొన్నట్టు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం వెల్లడించారు. పశ్చిమబెంగాల్, బిహార్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలు పాల్గొనలేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ముఖ్యమంత్రులతో మోదీ సమావేశమవడం ఇదే తొలిసారి. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం ఏర్పాటయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ కోరారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర దాడి లక్ష్యాల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బ తీయడం కూడా ఉన్న నేపథ్యంలో ఈ సూచన ప్రాధాన్యం సంతరించుకుంది. "ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి నగరం, ప్రతి రాష్ట్రమూ ప్రగతి సాధించడమే మన లక్ష్యం కావాలి. అప్పుడు దేశమంతా దానంతటదే వృద్ధి చెందుతుంది. గడువు లోపలే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఆ దిశగా అభివృద్ధి పనుల వేగం మరింత పెంచుదాం. 140 కోట్ల పైచిలుకు భారతీయుల ఆకాంక్షలను నెరవేరుద్దాం" అని రాష్ట్రాలకు ప్రధాని పిలుపునిచ్చారు. భారత్‌లో పట్టణీకరణ శరవేగంగా సాగుతోందని గుర్తు చేశారు. కనుక నగరాలను సుస్థిరాభివృద్ధి, ఇన్నోవేషన్ల కలబోతగా, భవిష్యత్ అవసరాలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. "మహిళా శక్తికి మరింత ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే మనమంతా ఆశించిన విధంగా దేశప్రగతి సాధ్యపడుతుంది. శ్రామిక శక్తిలో మహిళలను మరింతగా భాగస్వాములను చేయాలి. అందుకు అనుగుణంగా చట్టాలు, విధానాలను రూపొందించుకోవాలి" అని మోదీ చెప్పారు.




SUMADHURA'S
GARDENS by the BROOK
SUMADHURA®
HMDA No. P1 G1/BP/TPS/570/2022,
P2 G1/BP/TPS/2171/2023
TG RERA No. P02400004411/7022 (P1/P2)
Website: rera.telangana.gov.in
A Smart Investment for Unbounded Returns
MOVE IN BY
SEPT-25
2, 2.5 & 3 BHK Flats
STARTING AT
₹89.95L*
AT RAJENDRANAGAR, HYD
2 Clubhouses | 7 Themed Gardens
*T&C APPLY


BUILDING PERMIT
No. 1/C20/01241/2021 (GHMC - NANAKRAMGUDA)
TG RERA REGISTRATION
No. P02400003072 | Website: https://rera.telangana.gov.in
FOMO?
FEAR OF MISSING 'THE OLYMPUS'
Exceptional Location.
Limited Inventory.
Unlimited Eyeballs.
STARTS FROM
₹2.26 Cr.*
THE OLYMPUS
LIVE EXCEPTIONALLY
Project completion by
DEC '25
*T&C APPLY
Luxury 3&4 BHK Residences @ Financial District
94038 94440

**మహా సిటీ**

RNI APTEL/2010/34498

Voume:15 June : 2025 Issue:1

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# 2025 ఐపిఎల్ విజేత ఆర్‌సిబి



ఎట్టకేలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపిఎల్ ట్రోఫీ కల తీరింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ బెంగళూరు తన ఖాతాలో తొలి టైటిల్‌ను జత చేసుకుంది. ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది.

సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఐపీఎల్ 18వ సీజన్ విజేతగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు గెలిచింది. పంజాబ్ కింగ్స్‌పై ఆరు పరుగులు తేడాతో విజయం సాధించి తొలిసారి కప్‌ను గెలిచింది. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సీబీ టైటిల్‌ని నెగ్గింది. ఈ మ్యాచ్ తర్వాత ప్రజంటేషన్ వేడుకల్లో విజేత ఆర్‌సీబీ, రన్నరప్ పంజాబ్ కింగ్స్‌తో పలువురు ఆటగాళ్లపై కాసుల వర్షం కురిసింది. ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో బెంగళూరు ఆరు పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి కప్ ను కైవసం చేసుకోవడంపై ఆర్‌సిబి అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒకటా, రెండా ఏకంగా 18 ఏండ్లు కండ్లు కాయలు కాసేలా చూసిన వైనం. 2008లో ఏ క్షణాన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చేరాడో అప్పటి నుంచి ఇప్పటి వరకు తన అణువణువు జట్టు కోసం ధారపోసిన కోహ్లీ కన్న కల ఇన్నాళ్లకు సాకారమైంది. అండర్-19 ప్రపంచకప్‌తో మొదలైన కోహ్లీ విజయ ప్రస్థానంలో మరో కలికుతురాయి చేరింది. తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో వన్డే, టీ20 ప్రపంచకప్‌లకు తోడు చాంపియన్స్ ట్రోఫీ లాంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలను ముద్దాడిన కోహ్లీకి ఐపీఎల్ టైటిల్ ఇన్నాళ్లు అందని ద్రాక్షగా ఊరిస్తూనే వచ్చింది. ఏడాది ఏడాదికి 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ అభిమానుల ఆశలు మోసుకుంటూ లీగ్‌లో అడుగుపెట్టిన ప్రతీసారి ఆర్‌సీబీకి ఆశాభంగమే అయ్యింది.

ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్, షేన్ వాట్సన్, అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ లాంటి దిగ్గజాలు ప్రాతినిధ్యం వహించిన ఆర్‌సీబీ కన్న కల ఇన్నేండ్లకు నెరవేరింది. అభిమానుల ఆశలు ఫలించిన వేళ 18 ఏండ్ల విరామం తర్వాత జూన్ 3, 2025న ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. గత సీజన్ల లాగే ఈసారి ఆర్‌సీబీకి టైటిల్ సాధ్యమయ్యేనా అన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ కల కప్‌ను సొంతం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో హెూరాహెూరీగా సాగిన ఫైనల్ పోరులో ఆర్‌సీబీ ఆరు పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం సాధించింది. ఈ ప్రయాణంలో కోహ్లీ కల నెరవేరడం మరిచిపోలేని మధుర జ్ఞాపకం. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటు తూ, అంచనాలకు మించి రాణించిన ఆర్‌సీబీ అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. ఈ ప్రయాణంలో కోహ్లీ పాత్ర మరువలేనిది. మ్యాచ్ మరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా అప్పటికే ఒక అంచనాకు వచ్చిన కోహ్లీ తన భావోద్వేగాన్ని నియంత్రించు కోలేకపోయాడు. ఉబికి వస్తున్న కన్నీటిని దిగమింగుకుంటూ విజయం సాధించగానే మైదానంలో అలాగే కూర్చుండిపోయాడు. సహచరులందరితో చిరస్మరణీయ విజయాన్ని ఆస్వాదిస్తూ మైదానం మొత్తం కలియతిరిగాడు. తన భార్య అనుశ్కశర్మను అప్యాయంగా కౌగిలించుకుంటూ విజయాన్ని ఆస్వాదించాడు.





మ్యాచ్ ముగిసిన తర్వాత కోహ్లీ మాట్లాడుతూ 'ఈ విజయం జట్టుకే కాదు మాకు ఎల్లవేళలా మద్దతుగా నిలిచిన అభిమానులకు చెందుతుంది. ఆర్‌సీబీతో 18 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో యు-ంవకునిగా మొదలై, ఎంతో అనుభవం గడించాను. ప్రతీ సీజన్‌లో నా శక్తినంతా ధారపోశాను. ఇన్ని రోజులకు సాధించడం మరిచిపోలేని అనుభూతి. చివరి బంతి తర్వాత భావోద్వేగాన్ని నియంత్రించుకోలేకపోయాను. నా హృదయం, శరీరం బెంగళూరుతోనే' అని అన్నాడు.





EIPL

the tamarind
HMDA: 013352/BP/HMDA/2744/SKP/2022
RERA NO: P02400006803

ROOTED IN CALM.
CURATED FOR THE RARE.

SPACIOUS HOMES THAT GIVE YOU THE COMFORT & PRIVACY YOU NEED.

3 BHK FLATS

@NEKNAMPUR, ALKAPUR TOWNSHIP



WELL-CONNECTED TO EVERYTHING THAT MATTERS.

BASE PRICE ₹7,200 PER SFT | POSSESSION BY OCTOBER 2025

- 3.5-ACRE GATED COMMUNITY
- G+14 FLOORS | 3 TOWERS | 359 UNITS
- LAYOUTS WITH SERENE VIEWS
- 20,000 SQ. FT. CLUBHOUSE
- GUEST SUITES & BANQUET LOUNGES
- YOGA ZONES, SPORTS BAR, INDOOR GAMES

SCAN HERE TO VISIT WEBSITE

Call us on +91 9121 555 555, 99491 55551 | www.eiplgroup.com | Plot No.17/18, Narsingi Village, Gandipet Mandal, Hyd, Telangana 500075

# తెలంగాణ మంత్రివర్గ విస్తరణ...ముగ్గురికి పదవులు







తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు సామాజిక న్యాయానికే పెద్దపీట వేసిటన్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న కేబినెట్ కూర్పును బేరీజు వేసుకొని మరీ సామాజిక న్యాయం కల్పించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లేలా మంత్రులను కాంగ్రెస్ అధినాయకత్వం ఎంపిక చేసింది. ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ నాయకుడికి మాత్రమే విస్తరణలో అవకాశం కల్పించింది. విస్తరణకు ముందు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న 12 మంది మంత్రుల్లో (ముఖ్యమంత్రితో సహా) నలుగురు రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు అగ్రవర్ణాలకు చెందిన మంత్రులున్నారు. వీరితోపాటు ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు కేబినెట్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ముగ్గురు బీసీ, ఎస్సీ నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించింది.

దీంతో ప్రస్తుతం కేబినెట్‌లోని 15 మంది సభ్యుల్లో అగ్రవర్ణాల కంటే అధికంగా 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకు స్థానం కల్పించినట్టయ్యింది. ఓసీ నేతలను ఏడుగురికి మాత్రమే పరిమితం చేసింది. కేబినెట్‌లో ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా సగానికిపైగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన నేతలుండేలా జాగ్రత్త తీసుకుందని స్పష్టమవుతోంది. రాజ్‌భవన్‌లో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్(ధర్మపురి) ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అవకాశం లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## మిస్ వరల్డ్ 2025గా మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాత




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో నిర్వహించిన అందాల పోటీలు వైభవంగా ముగిశాయి. 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని సొంతం చేసుకుంది. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని సుచాతా చువాంగ్‌కు ధరించారు. 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాతకు.. రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. సుచాత.. థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

సుచాతకు ప్రపంచ సుందరి కిరీటం దక్కడంతో థాయిలాండ్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. థాయ్‌లాండ్‌కి చెందిన ఆమె కేన్సర్ ఫ్రీ ప్రపంచం కోసం పాటుపడుతోంది! దానికో కారణం ఉంది. పదహారవ ఏట ఆమెకు బ్రెస్ట్ ట్యూమర్ సర్జరీ అయింది. అది తన జీవనోద్దేశాన్ని, లక్ష్యాన్నే మార్చింది అంటున్న ఓపెల్ సుచాతా. 'తెలంగాణ నాకు ఎంతో ప్రత్యేకం.. ఇక్కడ సాధించిన ప్రపంచ సుందరి కిరీటం కేవలం నా దేశం థాయ్‌లాండ్‌కే కాదు.. మొత్తం ప్రపంచానికీ గుర్తుండిపోతుంది. 40 రోజుల నుంచి హైదరాబాద్‌లో ఉంటున్నాను. తెలంగాణ పర్యాటకం, సంస్కృతిని పరిశీలించాను. ఇక్కడి ఆతిథ్యాన్ని స్వీకరించాను. హైదరాబాద్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది' అని మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాతశ్రీ పేర్కొన్నారు.




INVEST WHERE THE FUTURE'S HEADED IN
HYDERABAD
WITH
RADHEY GROUP
BUILT ON TRUST
A Home for New Dreams,
THE SKYE IS EXPANDING...
Towers B & C launched.
New Towers. New Hopes. New You.
A World of 100+ Amenities
RADHEY skye
2,3 & 3.5 BHK Homes
Starting at ₹98 Lakhs
Velimela, Kollur
9100 52 52 52
Rera: P01100006237 *T&C APPLY
From Gruhapravesam to Grand Celebrations!
4 & 5 BHK Villas
Starting at
₹5.6 CR*
28 Acres
292 Villas
220-800 Sq.Yds
3778 to 6500 Sft
LIMITED SIGNATURE
PRIVATE BACKYARD VILLAS AVAILABLE
RAAGA
4&5 BHK
Private Backyard Villas
Velimela, Kollur
9100 76 76 76
Rera: P01100004172 *T&C APPLY





# టీడీపి మహానాడు విజయవంతం...లోకేష్‌పైనే అందరి దృష్టి.

ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ భారీ ఎత్తున జరిగింది. టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని టీడీపీ శ్రేణులు మహానాడు వేడుకలో పాలుపంచుకున్నారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కడపలో టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. మహానాడు సూపర్ సక్సెస్ అయిందని నాయకులు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన ఐదు అంశాలను మహానాడులో బలపరిచారు.

కడపలో జరిగిన మహానాడు లక్షలాదిమందిరాకతో ఘనంగా ముగిసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. తొలిసారి నిర్వహించిన మహానాడుకు తొలిసారి.. కడప వేదిక అయింది. ఈ మహానాడు ద్వారా అనేక అంశాలు చర్చకు వచ్చాయి. తొలిసారి.. నారా లోకేష్.. జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో మహానాడుకు ఆరు శాసనాలు అందించారు. ఇక, పార్టీ సిద్ధాంతాలను చంద్రబాబు మరోసారి గుర్తు చేశారునారా లోకేష్ తొలిసారి ప్రకటించిన ఆరు శాసనాలను తమ్ముళ్ల క్షేత్రస్థాయిలో వివరించాల్సిన కీలకమైన బాధ్యతను చెప్పకనే చెప్పారు. ఆరు శాసనాలు కాదు.. ఆరు ఊపిరులుగా భావించాలని.. చంద్రబాబు చెప్పిన మాట ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుతూ.. రూపొందించిన ఈ ఆరు శాసనాలను ఆయా వర్గాలకు చేరువ చేయడం.. అనే ప్రక్రియ ఇప్పుడు.. నాయకులు, కార్యకర్తల పైనే ఉంది. అంతేకాదు.. ఎవరూ ఈ విషయంలో అప్రమత్తత కోల్పోరాదన్న సంకేతాలు ఇచ్చారు.

ఈ మహానాడులో క్లస్టర్ ఇన్‌చార్జి నుంచి పార్టీ మండల అధ్యక్షుడి వరకు తీర్మానాలపై మాట్లాడే అవకాశాన్ని టీడీపీ హైకమాండ్ కల్పించింది. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం.. ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్త కాదు.. అధికారం కొత్త కాదు.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే నిలబడ్డామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని లోకేష్ సూచించారు. తెలుగుదేశం పార్టీ తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ అన్నారు. తెలుగువారు కష్టాల్లో ఉంటే



ముందుండి అండంగా నిలబడే పార్టీ, పెదల కడుపు నిండా భోజనం పెట్టే పార్టీ టీడీపీ అన్నారు.

పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యమని 'టీడీపీ పని అయిపోయిందని.. ఇక ఆ పార్టీ లేదని చెప్పిన వారు..ఇప్పుడు ఇళ్లలో కూర్చుని టీవీలు చూ స్తూ.. టీడీపీ పని అయిపోలేదని..ఈ పార్టీ మరింత దూకుడుగా ముందుకు సాగుతోందని.. తెలుసుకుంటున్నారు. ఇంతకన్నా పార్టీకి ఇంకేం కావాలి. ఇదంతా



కార్యకర్తల కృషి.. వారి త్యాగాలకు నిదర్శనం అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మహానాడు తొలిరోజు సభకు మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించారు. తొలుత సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. దాదాపు గంటా 20 నిమిషాలకు పైగానే చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సీమ అభివృద్ధి నుంచి గత ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చే వరకు జరిగిన అనేక పరిణామాలను వివరించారు. ముఖ్యంగా వైసీపీ హయాంలో పార్టీ ఎదుర్కొన్న సమస్యలను ఆయన ఏకరువు పెట్టారు. పార్టీ కోసం పట్టిన జెండా దింపకుండా.. ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాకు చెందిన తోట చంద్రయ్య హత్యను ఆయన ప్రస్తావించారు. ప్రాణం పోతున్నా.. పార్టీ జెండాను.. పార్టీ నినాదాన్ని వదిలి పెట్టకుండా చివరకు ప్రాణాలు సైతం అర్పించిన తోట చంద్రయ్య పార్టీలోని ప్రతి నాయకుడికి.. కార్యకర్తకు కూడా స్ఫూర్తి మంతమని పేర్కొన్నారు. "చాలా మంది అన్నా.. ఇంకేముంది .. పార్టీ పని అయిపోందని. కానీ,.. పిడికిలి బిగించిన కార్యకర్తలు.. పార్టీని నిలబెట్టారు. అధికారంలోకి వచ్చే వరకు పట్టుబట్టి ముందుకు నడిచారు. అలాంటి ప్రతి ఒక్కరికీ.. మహానాడు వేదికగా.. అభినందనలు తెలుపుతున్నా." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే.. అసలు లక్ష్యాలు అనేకం ఉన్నాయని.. వాటిని సాధించుకునేందుకు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు.

తెలుగుదేశం పార్టీ మహానాడు పేరుతో సమావేశాలను ఇప్పటివరకు ఎన్నో నిర్వహించింది. ఆ పార్టీ 1983లో అధికారంలోకి రావడంతోనే అదే ఏడాది తొలిసారి జరిపింది. ఆ తరువాత మహానాడు ఉమ్మడి ఏపీలో ప్రతీ ఏటా ప్రతీ చోటా నిర్వహిస్తూ వస్తోంది. అయితే ఈసారి మహానాడు టీడీపీకి ప్రత్యేకమని చెబుతున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ వయసు ఈ రోజు అక్షరాలా 43 ఏళ్ళు. అంటే ఒక ప్రౌఢ అన్న మాట. నడివయసులోకి వచ్చిన పార్టీ అన్న మాట. ఇక ఈసారి టీడీపీ కూటమి కట్టి చరిత్రలో ఎరగని విధంగా అత్యధిక సీట్లను గెలుచుకుంది. కేంద్రంలో ఎంతో అనుకూలమైన ప్రభుత్వం ఉంది. ఇక బలమైన ప్రభుత్వం ఏపీలో నడుపుతోంది. బలహీనమైన ప్రతిపక్షం ఉంది. ఒక విధంగా ఏపీలో కూటమిది అంతా ఏకపక్షంగానే ఉంది అని చెప్పాలి. ఇంకో వైపు టీడీపీకి కలిసొచ్చే కాలానికి ఎదిగొచ్చిన వారసుడిగా కళ్ళ ముందు లోకేష్ కనిపిస్తున్నారు. నారా లోకేష్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేనాటికి ఆయనని చూసి విపక్షాలు గేలి చేసేవి. పప్పు అని పేరు పెట్టి విమర్శించేవి. అయితే దానిని ఒక సవాల్ గా తీసుకున్న లోకేష్ తనను తాను మార్చుకుంటూ ముందుకు సాగారు. అలా ఆయన 2019 నుంచి 2024 మధ్యలో చాలా ఎదిగారు. తన నాయకత్వ పటిమను పెంచుకున్నారు. యువగళం పాదయాత్రతో జనంలోనూ పార్టీ జనంలోనూ పట్టు సాధించారు. దాంతో లోకేష్ భవిష్యత్తు నాయకుడు అన్న భావన టీడీపీలోనూ ఏపీలోనూ బలంగా ఏర్పడింది. ఈ నేపధ్యంలో జరుగుతున్న మహానాడు నారా లోకేష్ కి చాలా ప్రత్యేకమైనదిగా చెప్పాలి. నారా లోకేష్ ఈసారి మహానాడులో అతి ముఖ్య ఆకర్షణగా కనిపిస్తున్నారు. సాధారణంగా టీడీపీ అధినేత చంద్రబాబు మీదనే అందరి దృష్టి ఉంటుంది. ఆయన ప్రసంగం కోసమే అంతా చూస్తారు. కానీ ఈసారి మహానాడులో పూర్తిగా లోకేష్ మాత్రమే కనిపించారు. నాయకులు అంతా తమ ప్రసంగాలలో లోకేష్ గురించే ఎక్కువగా చెబుతున్నారు. ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాస్ అయితే భవిష్యత్తు నాయకుడు లోకేష్ అని స్పష్టం చేశారు. ఆయనలో పట్టుదలను పనిచేసే తత్వాన్ని తాను దగ్గర ఉండి చూశాను అని అన్నారు. అదే తీరున అనేకమంది నాయకులు అంతా కూడా లోకేష్ నే కీర్తిస్తూ ఉపన్యసించారు. సీనియర్లు దీవిస్తూంటే జూనియర్లు జై కొడుతున్న సన్నివేశమే టీడీపీ మహానాడులో కనిపిస్తోంది. ఇప్పటిదాకా వన్ మ్యాన్ షోగా టీడీపీని నడిపిన కూడా ఈసారి కొంత రిలాక్స్ గా మహానాడు వేదిక మీద కనిపించారు. ముప్పయ్యేళ్ళుగా తాను మోస్తున్న బరువు బాధ్యతలను అందుకోవడానికి తనదైన సమర్ధత చూపిస్తూ లోకేష్ అంది వచ్చారన్న ఆనందం అయితే బాబులో కనిపిస్తోంది.



# నాట్స్ సంబరాలకు బాలయ్య రాక










ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ 8వ ద్వైవార్షిక తెలుగు మహాసభలు "అమెరికా తెలుగు సంబరాలు" పేరుతో జూలై 4,5,6 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అమెరికాలో మునుపెన్నడూ లేని విధంగా తెలుగు పరిమళాలను వెదజల్లుతూ.. ఆధ్యాత్మిక, సాహితీ, కళ, సినిమా, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులతో ఈ సభలు ఉత్సాహంగా సాగనున్నాయని నాట్స్ 2025 సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ బోర్డు ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మదన్ పాములపాటి, తదుపరి అధ్యక్షుడు మందాడి శ్రీహరిలు తెలిపారు. సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఫ్లోరిడాలోని టాంపాలో జరిగే 8వ అమెరికా తెలుగు సంబరాల్లో సందడి చేయనున్నారు. బాలయ్యతో పాటు అల్లు అర్జున్, వెంకటేష్, మీనా, శ్రీలీల, రాఘవేంద్రరావు, సుకుమార్, హరీష్ షంకర్, దేవిశ్రీప్రసాద్, థమన్, గోపీచంద్ మలినేని, సాయికుమార్ తదితర సినీ ప్రముఖులు సందడి చేయనున్నారని వీరు తెలిపారు. ఈ వేడుకల్లో దేవిశ్రీప్రసాద్, థమన్‌ల సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. హిల్స్‌బరో నది ఒడ్డున డౌన్‌టౌన్ అందాల నడుమ ఉన్న టాంపా కన్వెన్షన్ సెంటరు ఈ సంబరాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సంబరాల్లో తెలుగుదనానికి పెద్దపీట వేస్తూ అమెరికావ్యాప్తంగా కథలు, కవితలు, పద్యాల పోటీలను నిర్వహిస్తున్నారు. వీటితో పాటు క్రీడా, సాంస్కృతిక పోటీలను సైతం నిర్వహిస్తున్నట్లు సంబరాల కార్యవర్గం వెల్లడించింది. విజేతలకు నాట్స్ సంబరాల ప్రధాన వేదికపై బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ మహాసభలకు పలువురు ప్రముఖులు వస్తున్నట్లు వారు చెప్పారు. రామ్మోహన్‌నాయుడు, డా. పెమ్మసాని చంద్రశేఖర్, దగ్గుబాటి పురందేశ్వరి, అయ్యన్నపాత్రుడు, వంగలపూడి అనిత, కె.వి.రావు, డా. కాసు ప్రసాదరెడ్డి, డా. ఎ.వి.గురవారెడ్డి, రాఘవేంద్రరావు, వెంకటేష్, సాయికుమార్, సుకుమార్, హరీష్ శంకర్, కనకాల సుమ, జయసుధ, మీనా, ఆమని, కావ్య థాపర్, నభా నటేష్, పూర్ణ, తనికెళ్ల భరణి, బీ.ఆర్.నాయుడు, చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, హైపర్ ఆది తదితరులతో కూడిన అతిథుల బృందం ఈ సంబరాల్లో సందడి చేస్తారని నిర్వాహక కార్యవర్గం తెలిపింది.

"ఇది మన తెలుగు సంబరం – జరుపుకుందాం కలిసి అందరం" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ అమెరికా తెలుగు సంబరాల్లో అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్, ప్రశాంత్, మదన్‌లు కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు సంబరాల వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# FNCA మలేషియా ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాలు




ఫెడరేషన్ అఫ్ ఎన్ ఆర్ ఐ కల్చరల్ అసోసియేషన్స్ మలేషియా (FNCA-మలేషియా) ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు 2025 మలేషియాలో ఘనంగా జరిగాయి. మలేషియా కోలాలంపూర్ లోని MAB కాంప్లెక్స్ ఈవెంట్ హాల్ బ్రిక్ ఫీల్డ్స్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవాసులు , స్థానిక తెలుగు వారు పాల్గొన్నారు. పిల్లలు తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా ఆడి పాడి సందడి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు ఎక్సపెట్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా డిప్యూటీ ప్రెసిడెంట్ ఆనంద్ , మలేషియా ఆంధ్ర అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్, మలేషియా తెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు దాతో కాంతారావు , తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా డిప్యూటీ ప్రెసిడెంట్ సత్య సుధాకరన్ , మలేషియా తెలుగు వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాతో డాక్టర్ ప్రకాష్ రావు ,తెలుగుఇంటలెక్చువల్ సొసైటీ ఆఫ్ మలేషియా ప్రెసిడెంట్ కొణతాల ప్రకాష్ రావు , పెళ్లి చూపులు అసోసియేషన్ ఆఫ్ మలేషియా ప్రెసిడెంట్ శివ ప్రకాష్ , బి ర్ స్ మలేషియా ప్రెసిడెంట్ మారుతి, మలేషియా తెలంగాణ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సందీప్ గౌడ్, ఫెడరేషన్ అఫ్ ఎన్ ఆర్ ఐ కల్చరల్ అసోసియేషన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ MJR వరప్రసాద్ , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సారి ఉగాది పురస్కారాలు సమాజ సేవా కార్యక్రమాలను, కోవిడ్ లాక్ డౌన్ సమయములో మలేషియ లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆశ్రయం కల్పించి వారి స్వదేశానికి పంపించే వరకు అన్ని రకాల సదుపాయాలు అందించిన అసోసియేషన్ నాయకులకు మరియు మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోవడానికి కృషి చేసిన వారిని గుర్తించి వారిని గౌరవించే ఉగాది కీర్తి రత్న పురస్కారాలతో సత్కరించామని ఫెడరేషన్ అఫ్ ఎన్ ఆర్ ఐ కల్చరల్ అసోసియేషన్స్ మలేషియా ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.

జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆ తరువాత ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన జవాన్లకు, పహల్గమ్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం ఒక్క నిమిషం పాటు మౌనం వహించి నివాళులు అర్పించారు. అనంతరం ఉగాది పురస్కారాలను ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు.

తెలుగు ఎక్సపెట్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా నుంచి ప్రొఫెసర్ డాక్టర్ నాగరాజు సూర్యదేవర ,షైక్ సుభాని సాహెబ్, మలేషియా ఆంధ్ర అసోసియేషన్ నుండి శ్రీమతి విజయ శారద గరిమెళ్ళ ,వెంకట్ చిక్కం, మలేషియా తెలుగు ఫౌండేషన్ నుంచి ప్రకాష్ రావు, జగదీశ్వర్ రావు, మలేషియా తెలుగు వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నుండి కృష్ణ మూర్తి , సుబ్బారావు,తెలుగు ఇంటలెక్చువల్ సొసైటీ అఫ్ మలేషియా నుంచి శ్రీ రాములు సన్నాసి ,తొండ కృష్ణ మూర్తి చంద్రయ్య , పెళ్లి చూపులు అసోసియేషన్ ఆఫ్ మలేషియా నుంచి పారు ఆపతినారాయణన్ ,గువేంద్ర శ్రీనివాస్ రావు అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు .

అలాగే ఫెడరేషన్ అఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్స్ మలేషియా 2025-2026 కి గాను నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఆ తర్వాత కార్యక్రమంలో ఆట పాటలతో అలరించిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



# 24వ తానా మహాసభలకు సిద్ధమైన కమిటీలు

అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా పేరు పొందిన ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభలకు ఏర్పాట్లు జోరందుకున్నాయి. అమెరికా నలుమూలలా ఉన్న తెలుగువారితోపాటు అమెరికా లోని రాజకీయ ప్రముఖులు, ఇండియాలో ఉన్న రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీతారలు, ఇతరులు మహాసభలకు వచ్చి కనువిందు చేస్తుంటారు. ఈసారి తానా 24వ ద్వై వార్షిక మహాసభలు జూల్కె 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ లో జరగనున్నది. ఈ మహాసభలకోసం ఏర్పాటుచేసిన వివిధ కమిటీలతో డిట్రాయిట్ లోని శ్రీ వేంకటేశ్వర టెంపుల్ ఆవరణలో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు తానా మహాసభలకు అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తానా మహాసభల ప్రత్యేక సావనీర్ కోసం కమిటీ సభ్యుల ఫోటో సెషన్స్‌ను కూడా నిర్వహించారు. ఈ కమిటీ సమావేశానికి మైత్రీ మూవీస్ అధినేత, ప్రముఖ నిర్మాత నవీన్ ఎర్నేని రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, తానా మహాసభల విజయవంతానికి తనవంతుగా సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ నాయకులు మాట్లాడుతూ, తామంతా సినిమాల్లో చూపిస్తున్న తెలుగు సంస్కృతి పట్ల ఆకర్షితులవుతున్నామని, మీరు తీసే సినిమాల రిలీజ్ ఫంక్షన్ యూత్ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించాలని అభ్యర్థించారు.

కమిటీ సభ్యుల ఉత్సాహం చూస్తే ఆనందంగా ఉందని కాన్ఫరెన్స్ సమన్వయకర్త ఉదయ్ కుమార్ చాపలమడుగు అన్నారు. మహాసభలు విజయవంతానికి అందరూ కృషి చేయాలని కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్ కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతోపాటు ఇతర తానా కాన్ఫరెన్స్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# "కేంద్ర సాహిత్యఅకాడమీ పురస్కార గ్రహీతలతో మాటా మంతీ" విజయవంతం

తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" పేరిట ప్రతి నెల ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ""కేంద్ర సాహిత్యఅకాడమీ పురస్కార గ్రహీతలతో మాటా మంతీ"అనే అంశంపై జరిపిన 80వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశంలో తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు పాల్గొన్న అతిథులందరికీ స్వాగతం పలుకుతూ, ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న తెలుగు సాహితీ వేత్తల్లో కొంతమంది ఈ రోజు ఒకే వేదికమీద పాల్గొనడం చాలా సంతోషంగా ఉందంటూ, శుభాకాంక్షలుతెల్పి, అందరికీ ఆత్మీయఆహ్వానం పలికారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ "అసంఖ్యాకంగాఉన్న భారతీయ భాషలలో, 24 భాషలకు ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్యఅకాడమీ ప్రదానంచేస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న 8 మంది తెలుగు సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో




పాల్గొని, వారు పురస్కారం పొందిన రచనలపై స్వీయవిశ్లేషణ చెయ్యడం చాలా వినూత్నంగా ఉందన్నారు. ఇప్పటివరకు కేవలం భారతీయ పౌరసత్వం కల్గినవారు మాత్రమే ఈ పురస్కారాలు అందుకోవడానికి అర్హులు. కాని పద్మ పురస్కారాల లాగా, భారతీయ పౌరసత్వంతో సంభందం లేకుండా, వివిధ దేశాలలో స్థిరపడిన భారతీ-యమూలాలున్న రచయితలను కూడా ఈ కేంద్ర సాహిత్యఅకాడమీ పురస్కారాలకు అర్హులను చేస్తే, మరిన్ని వైవిధ్య భరితమైన రచనలు పోటీలకు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ విషయాన్ని పరిశీలించాలని లక్షలాదిమంది ప్రవాసభారతీయుల తరపున కేంద్ర సాహిత్య అకాడమీకి డా. ప్రసాద్ తోటకూర విజ్ఞప్తి చేశారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శిగా పనిచేస్తున్న డా. కృతివెంటి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ "కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార పోటీలకు వచ్చే తెలుగు రచనలు ఇతర భాషలతో పోల్చిచూస్తే వాసి లోను, రాశిలోనూ సంతృప్తికరమైన స్థాయిలోనే ఉన్నాయన్నారు.

# తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే



తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డేను సింగపూర్ ఈస్ట్ కోస్ట్ పార్క్ లో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఫ్యామిలీ డేలో సుమారు 200 ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయఆటలను భావి తరాలకు అందించాలని TCSS సభ్యులు.. సంచి దుంకుడు, కచ్చకాయలు, ఇతర వినోద భరిత ఆటలు అంత్యాక్షరి, స్పూన్ మార్బుల్, దం చరాడ్స్ , తంబోలా మొదలగు ఆటలు ఆడించి బహుమతులు అందజేశారు. అనంతరం అందరూ కలిసి విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీసీఎస్ఎస్ లైఫ్ మెంబెర్స్ మాట్లాడుతూ ఎలాంటి హంగు ఆర్భాటాలు, లాభాపేక్ష లేకుండా చేస్తున్న ఈ కార్యక్రమాలు ఆదర్శప్రాయం, అభినందనీయం అన్నారు. టీసీఎస్ఎస్ లైఫ్ మెంబెర్స్ ఫామిలీ డే - 2025 ఇంతలా విజయవంతమయ్యేలా సహకరించి వారికి, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ , సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు, కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి, చల్ల కృష్ణ తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక ఈ కార్యక్రమానికి రమేష్ గడప, రాము బొందుగుల మరియు వెంకటరమణ నంగునూరి, కల్వ లక్ష్మణ్ రాజు మొదలగు వారు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

# ఆకట్టుకున్న ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం 213వ సాహిత్య సదస్సు

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన 213వ "నెలనెల తెలుగువెన్నెల" సాహిత్య సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సాహితీ సదస్సులో సాహితీ ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పేరి భార్గవి "హృద్యమైన పద్య ప్రయాణం" అనే అంశంపై చేసిన ప్రసంగం సాహితీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. సమన్విత మాడా వీనుల విందుగా ఆలపించిన త్యాగరాజ కీర్తన "గజాననమ్ తం గణేశ్వరం" ప్రార్థనా గీతంతో సదస్సు ప్రారంభమైంది. సమన్వయకర్త దయాకర్ మాడా స్వాగతోపన్యాసం చేయగా.. టాంటెక్స్ 200వ సదస్సు కోసం ప్రముఖ కవి, కీ.శే. వడ్డేపల్లి కృష్ణ రాసిన "నెల నెలా – తెలుగు వెన్నెలా" గీత వైశిష్ట్యాన్ని కొనియాడుతూ, ఆ సుమధుర గీతాన్ని మరోసారి వినిపించారు. అనంతరం దయాకర్ మాడా ముఖ్య అతిథి పేరి భార్గవిని సాహితీ ప్రియులకు పరిచయం చేశారు.ప్రధాన వక్త పేరి భార్గవి తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, పద్యరచనలో తాను అడుగుపెట్టినప్పటి నుండి జరిగిన సంఘటనల క్రమాన్ని చక్కగా వివరించారు. పద్యరచనలో తనకు ఓనమాలు దిద్దించిన డాక్టర్ కొల్లారపు ప్రకాశరావు శర్మ, తోపెల్ల బాల సుబ్రహ్మణ్య శర్మ, నేమాని శ్రీనివాసరావు, కంది శంకరయ్య గార్లకు తాను ఎంతో ఋణపడి ఉన్నానని తెలిపారు. తనకు అరవై ఐదు సంవత్సరాలు నిండిన తర్వాతనే యోగా నేర్చుకోవడం, అదే సంస్థలో శిక్షకురాలిగా అనేకమందికి యోగా నేర్పించడం, మానసిక వికలాంగులకు సేవ చేస్తూ తమ పనులను తాము చేసుకోనేటట్లు శిక్షణ నిచ్చి వారికి ఆత్మస్థైర్యాన్ని కలిగించడం, ఇంద్రగంటి లక్ష్మణ శాస్త్రి వెంకట రావు వద్ద సంగీతము నేర్చుకోవడం, తిమ్మాబత్తుల చక్రవర్తి వద్ద వీధికోలాట ప్రక్రియను నేర్చుకొని తిరుమల మాడవీధులలో భక్తిపూర్వక కోలాటం ప్రదర్శనలో పాల్గొనడం – ఇవన్నీ భగవత్కృప వల్లనే సాధ్యమయ్యాయని ఆమె అన్నారు.

పేరి భార్గవి స్ఫూర్తిని మెచ్చుకుంటూ డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి, లెనిన్ వేముల, దయాకర్ మాడ, డాక్టర్ వి.ఎన్. రాజ్యలక్ష్మి, కాశీనాథుని రాధ, విజయలక్ష్మి కందిబండ్ల, ఎన్.బి.టి. సుందరి, శ్రీ చంద్ర, డాక్టర్ నక్త రాజు, నిడిగంటి గోవర్ధన రావు తమ ప్రతిస్పందనలను తెలియజేశారు.





# ధిమ్‌తానా 2025 ఆస్టిన్ ప్రాంతీయ ప్రిలిమినరీలు ఘనంగాముగిసాయి

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (TANA) ఆధ్వర్యంలో జరగనున్న 24వ టానా మహాసభలలో భాగంగా నిర్వహించిన ధిమ్‌తానా 2025 సాంస్కృతిక పోటీలు ఆస్టిన్ నగరంలో Tana ప్రాంతీయ ప్రతినిధి శ్రీ సుమంత్ పుసులూరి గారి సన్నిధిలో ఎంతో జయప్రదంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం నుండి 400 మందికి పైగా పాల్గొనడంతో ఈవెంట్ విజయవంతంగా నిలిచింది.

ముఖ్యాంశాలు:క్లాసికల్, ఫోక్, మరియు ఫిల్మీ నృత్య పోటీలు – వివిధ వయస్సుల గ్రూపుల నుండి వచ్చిన బృందాలు ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

పాటల పోటీలు – క్లాసికల్ మరియు ఫిల్మీ/ఫోక్ శైలుల్లో చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ ఉత్కృష్టమైన ప్రదర్శనలు చేశారు.

బ్యూటీ పేజెంట్ ఆడిషన్స్ – Miss Teen TANA, Miss TANA మరియు Mrs. TANA టైటిళ్ల కోసం నిర్వహించిన ఎంపిక కార్యక్రమాల్లో అభిజాత్యంతో కూడిన ప్రదర్శనలు జరిగాయి.

విజేతలకు జాతీయ వేదికపై అవకాశం:ఆస్టిన్ ప్రిలిమినరీల్లో విజేతలుగా నిలిచిన వారు ఇప్పుడు జూలై 3–5, 2025 న మధ్య మిచిగన్ రాష్ట్రంలోని నోవీ నగరంలో జరిగే తానా మహాసభల జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారి ప్రతిభను దేశవ్యాప్తంగా ప్రదర్శించే అవకాశం దక్కినందుకు మేము గర్వపడుతున్నాము.

కృతజ్ఞతలు: ఈ విజయవంతమైన కార్యక్రమానికి తమ మద్దతు మరియు సహకారం అందించిన ఆస్టిన్ టానా టీం, స్వచ్ఛంద సేవకులు, న్యాయనిర్ణేతలు, స్పాన్సర్లు, మరియు ప్రేక్షకులకు సుమంత్ పుసులూరి TANA Southwest ప్రాంతీయ ప్రతినిధి ధన్యవాదాలు తెలియజేసారు.



# డల్లాస్‌లో టిటిఎ బోర్డు మీటింగ్ జయప్రదం

డల్లాస్, టెక్సాస్‌లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) మే 31, 2025న టిటిఎ అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెది నాయకత్వంలో బోర్డ్ డైరెక్టర్స్ మీటింగ్ ను విజయవంతంగా నిర్వహించింది. అధ్యక్షుడు నవీన్ మల్లిపెద్ది, వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి, అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, కో–ఛైర్మన్ డాక్టర్ మోహన్ రెడ్డి పాటలోళ్ళ, సభ్యులు భరత్ మాదాడి, శ్రీని అనుగు, గత అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల, ఇసి, బిఓడి, ఎస్‌సి, ఆర్వీపిలు ఈ వేడుకలకు వచ్చారు. అడ్వైజరీ కౌన్సిల్ సభ్యురాలు జ్యోతి రెడ్డి దూదిపాలను సంస్థకు కొత్త బోర్డు డైరెక్టర్‌గా నియమించినట్లు ఈ సందర్భంగా టిటిఎ ప్రకటించింది. ఈ సమావేశంలో, అధ్యక్షుడు టిటిఎ మెగా కన్వెన్షన్ తేదీలను అధికారికంగా ప్రకటించారు. ఇది జూలై 17–19, 2026 లో జరుగుతుంది. సేవా దినోత్సవాల ప్రణాళిక ముఖ్య ఎజెండా అంశాలలో ఒకటిగా ఉంది, సేవా దినోత్సవాల కోఆర్డినేటర్ విశ్వా కంది తన ఆలోచనలను బిఓడికి సమర్పించారు. టిటిఎ తన 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, డిసెంబర్ 2026లో హైదరాబాద్, ఇండియాలోని శిల్పకళా వేదికలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని టిటిఎ తీర్మానించింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి డాక్టర్ ఎల్.ఎన్. రెడ్డి దొంతిరెడ్డి గారిని ఛైర్మన్‌గా నియమించారు. టిటిఎ నాయకత్వం మొదటి త్రైమాసికానికి ఉత్తమ స్టాండింగ్ కమిటీ ఛైర్‌లను మరియు స్టార్ ఆర్వీపిలను కూడా ప్రకటించింది. టిటిఎ అడ్వయిజరీ ఛైర్ అధ్యక్షుడు, ఇసి, బిఓడి సభ్యులు డల్లాస్ బృందానికి ప్రవీణ్ చింత, విశ్వ కంది, నరేష్ బైనాగరి, వెంకట్ అన్నపరెడ్డి, శేఖర్, సందీప్, మహేష్ మరియు నిశాంత్ ఇతర బృందాలకు డల్లాస్‌లో బిఓడి సమావేశానికి ఆతిథ్యం ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





## బే ఏరియా లో తారక రాముని 102వ జయంతి మరియు మినీ మహానాడు సందడి

అమెరికాలోని బే ఏరియా లో వెండితెర ఇలవేల్పు, నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సంబరాలు ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి పర్యవేక్షణలో టీడీపీ నాయకులు వెంకట్ కోగంటి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. మిల్పిటాస్ నగరంలోని స్టార్ లైట్ పార్క్ ఇందుకు వేదిక అయ్యింది.

తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికలల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారి జరుగుతున్న మహానాడు కార్యక్రమం కావడంతో 150 మందికి పైగా అభిమానులు, మహిళలు, చిన్నారులు ఉప్పొంగిన ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి హాజరైన తెలుగుదేశం అభిమానులని ఉద్దేశించి ఆడియో కాల్ ద్వారా మాట్లాడుతూ.. తెలుగు నేల కోసం, తెలుగు వారి కోసం పరితపించిన సముజ్వల దీప్తి నందమూరి తారకరామారావు గారు చిరస్మరణీయుడు అని పేర్కొన్నారు. 40 అమెరికా నగరాల్లో సంవత్సరం పాటు తారక రామారావు గారి శత జయంతి ఉత్సవాలు జరిపామని.. ఇప్పుడు 102వ జయంతి మాత్రమే కాకుండా ఆ మహనీయుని సినీ రంగ ప్రవేశం జరిగి 75 సంవత్సరాలు అయిన సందర్భం కూడా కావడం హర్షణీయమని, ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ శుభాభినందనలు తెలిపారు.

## పోర్ట్లాండ్‌లో ఘనంగా మినీ మహానాడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మే 31 శనివారం నాడు అమెరికా లోని ఒరెగాన్ రాష్ట్రంలో పోర్ట్లాండ్ టీడీపీ మహానాడు చాలా అట్టహాసం గా ఆర్భాటం గా జరిగింది. ఈసారి మహిళలు, యువత తమ అభిమాన పార్టీ కోసం ముందు ఉండి నడిపించారు. పెద్ద NTR పుట్టినరోజు, టీడీపీ గత సంవత్సర కాలం పాలన మరియు బాలయ్య బాబు పద్మ భూషణ్ వచ్చిన సందర్భం గా సంబరాలు చేసుకున్నారు. దీన్లో భాగం గా మా తెలుగు తల్లికి పాటకి మహిళలు, చిన్నారులు బాలయ్య బాబు పాటలకి స్టెప్పులు వేసి అలరించారు. టీడీపీ పాలనలో భాగంగా చేపట్టిన ఎన్నో వ్యవసాయ ఆధారిత మరియు IT related కార్యక్రమాల గురించి ప్రసంగించారు. మంచి విందు భోజనం, బాలయ్యబాబు, టీడీపీ, మహానాడు మీద క్విజ్ ఇంకా మరెన్నో ఆహ్లాదభరితమైన కార్యక్రమాలు జరిగాయి. NRIs నరహరి రామినేని, మారుతి యరపతినేని టీడీపీ చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాల గురించి ప్రసంగించారు.



## లాస్ ఏంజెల్స్‌లో ఎన్టీఆర్ జయంతి

లాస్ ఏంజెల్స్‌లో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని మహానాడు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాన్ని అట్లూరి శ్రీహరి దీపప్రజ్వలనతో ప్రారంభించారు. శ్రీధర్ శాతులూరి, సురేష్ కందేపులు ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఎలా గుర్తింపు తీసుకొచ్చారో మాట్లాడారు. సురేష్ అయినంపూడి, విష్ణు యలమంచి మహానాడు చరిత్రను గుర్తు చేశారు. ప్రతాప్ మేతారమిట్ట, హేమకుమార్ గొట్టి టీడీపీ భవిష్యత్తు గురించి మాట్లాడారు. సుమంత్ వైదన ఎన్టీఆర్ కుటుంబం గురించి, బాలకృష్ణ క్యాన్సర్ ఆసుపత్రికి చేస్తున్న సేవలను వివరించారు.

వెంకట్ కోలనూపాక ఎన్టీఆర్ సినిమాలకు అభిమానిగా, ప్రశాంత్ అల్లాని విమానంలో ఎన్టీఆర్‌ను కలిసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. సుబ్బారావు నెలకుడితి, శ్రీనివాస్ కొల్లు టీడీపీ ఆవిర్భావం నుంచే పార్టీకి మద్దతు ఇస్తున్న విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో సురేష్ అంబటి, రామ్ యలమంచిలి, రామ్ యార్లగడ్డ, పరశురాం బోడెంపూడి, రామ్ చదలవాడ, వాసు వెలినేని, శ్రీకాంత్ రామినేని, శ్రీకాంత్ అమినిని, రవి చంద్రు, వెంకట్ కోరిపెల్లి, కృష్ణ బాసమ్, శ్రీని వంకాయలపాటి తదితరులు పాల్గొన్నారు.



## సింగపూర్ లో వైభవంగా వాసవి జయంతి

వాసవి క్లబ్ మెర్లియన్ సింగపూర్ (వీసీఎమ్ఎస్ ) వారి ఆధ్వర్యంలో వాసవి జయంతి పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సింగపూర్‌లోని మారియమ్మన్ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో 400 మంది ఆర్య వైశ్యులు పాల్గొన్నారు. వాసవి జయంతి పూజలతో పాటు సాంస్కృతిక అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

అఖిల భారత ఆర్య వైశ్య సమాజ ప్రెసిడెంట్ జయదుర్గ, ఆధ్యాత్మికవేత్త కొండూరు పద్మావతి వీసీఎమ్ఎస్ వ్యవస్థాపకులు నాగరాజ్ కైలా, బొబ్బ శ్రీనివాస్, సీనియర్ సభ్యులు లక్ష్మీ నారాయణ జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. కైలా శారద, మంచికంటి స్వప్న ముఖ్య అతిథులను సత్కరించారు. దివ్య గాజులపల్లి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విధిజ్ఞా కొండూరి, నితిన్, సాయి కౌశల్ గుప్తా, నేరెళ్ల వెంకట నిరంజన, జై దేవాన్, సిద్ధి శ్రీ ముక్తిదా, సుప్రజ, దర్శకురాలు సాయి సంగీత తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ అలరించారు. సుజాత ఆధ్వర్యంలో కోలాటం దృశ్యరూపకంగా వాసవి మాత కథనాన్ని ఆవిష్కరించారు



# ఆస్ట్రేలియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

మెల్‌బోర్న్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ నాడు తెలంగాణలో జరిపిన అభివృద్ధి, రైతులకు మద్దతుగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక చర్యలు, ప్రజలను నిరాశకు గురిచేస్తున్న పాలన కొనసాగుతోంది. రైతులు, యువత, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజలు ఇప్పుడు కేసీఆర్ పాలన నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరుగులేని విజయం సాధించనుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.




# దక్షిణాఫ్రికాలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

దక్షిణాఫ్రికాలోని తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. జోహానెస్‌బర్గ్ నగరంలోని మిడ్రాండ్‌లోని డ్రీమ్ హిల్ ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన ఈవేడుకకు, తెలంగాణ వాసులే కాకుండా, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రవాస భారతీయులు, అక్కడి స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా(టాసా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా పిల్లలు నృత్యాలు, పాటలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ కాన్సులేట్ జనరల్ సభ్యులు హరీశ్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ప్రజల ఆశయాలకు, అభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకున్నాయి. ఇలాంటి సంబరాలు ఇతర దేశాల్లో జరగడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కార్యవర్గ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా నూతన అధ్యక్షుడు, మురళి బండారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నాం. ఇది మా మట్టికి మనం ఇచ్చే గౌరవానికి నిదర్శనం. తెలంగాణ సమైక్యతకు, సాంస్కృతిక విలువలకు ఇదే ఉదాహరణ అని తెలిపారు.





# డాలస్ లో మహాత్మాగాంధీ విగ్రహానికి కెటీఆర్ పుష్పాంజలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికాలో డాలస్ నగరంలో నెలకొనియున్న, దేశంలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా దేశ ప్రజలందరినీ సమాయత్తపరచి, బ్రిటిష్ బానిస సంకెళ్లనుండి భారతదేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ కృషి ఎంతైనా కొనియాడతగ్గది అన్నారు. అందుకే ప్రపంచం అంతా గాంధీజీని నేటికీ ప్రశంసిస్తూనే ఉంటారు. అలాంటి విశ్వనాయకుడి యుగపురుషుడి విగ్రహాన్ని యింత పెద్దఎత్తున డాలస్ (ఇర్వింగ్) నగరంలో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర వారి కార్యవర్గసభ్యుల కృషిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మలేషియా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ సంబురాలు

మలేషియాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావించి పదేండ్లు పూర్తి చేసుకొని పదకొండో ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మలేషియా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మలేషియా ఎన్నారై శాఖ అధ్యక్షుడు మారుతి కుర్మ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో మలిదశ ఉద్యమం మొదలు, తెలంగాణ సాధన, అభివృద్ధి, నాడు మనం అనుభవించిన కష్టాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సాధనకై అమరుల ప్రాణత్యాగాలను ఎన్నడూ మరవలేమని వారికి నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో కేంద్రంలో కూడా బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చి అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించాలన్నారు.

కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మలేషియా ఫౌండర్ చిరుత చిట్టిబాబు, ఉపాధ్యక్షులు మునిగల అరుణ్, కార్యదర్శి, కోర్ కమిటీ సభ్యులు సందీప్ కుమార్ లగిశెట్టి, బొడ్డు తిరుపతి, హరీష్ గుడిపాటి, శ్యామ్, పూర్ణ చందర్ రావు, కిషోర్, క్రాంతి , విజయ్, గద్దె జీవన్ కుమార్, రమేష్ గౌరు, సత్యనారాయణరావ్ నడిపెల్లి పాల్గొన్నారు.



## న్యూయార్క్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

అమెరికాలోని న్యూయార్క్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా నిర్వహించారు. న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలతో పాటు బాలోత్సవ్ ను నిర్వహించారు. బెత్ పేజ్ కమ్యూనిటీ సెంటర్‌లో జరిగిన ఈ ఉత్సవాలకు న్యూయార్క్ మెట్రో ప్రాంతంలో నివసించే తెలుగు ప్రవాసులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.నైటా అధ్యక్షురాలు వాణి అనుగు, కార్యవర్గసభ్యులు మంచి ఏర్పాట్లు చేయటంలో వేడుకలు చాలా ఉత్సాహంగా జరిగాయి. అభివృద్ధి పథంలో పయనిస్తున్న తెలంగాణ మరింత ఎదగాలని సమావేశంలో మాట్లాడిన పలువురు ఎన్ఆర్ఐలు ఆకాంక్షించారు. సింగర్స్ సృష్టి చిల్ల, వందేమాతరం తరంగ్ తమ ఆటపాటలతో ఉత్సవాలకు మరింత ఊపును తెచ్చారు. బాలోత్సవ్‌లో భాగంగా ప్రవాసుల పిల్లలు తమ స్కిల్స్, టాలెంట్ షోతో ఆకట్టుకోవటంతో పాటు ఆడిపాడి అల్లరి చేశారు. నృత్యాలు, పాటలు, మ్యాజిక్ షో, మిమిక్రీ ఇలా పలు రకాల పోటీలు ఉత్సవాలకు ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు నైటా తరపున బహుమతులు అందించారు.కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి, నైటా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ కోడెల, సెక్రటరీ హరిచరణ్ బొబ్బిలి, ట్రెజరర్ నరోత్తం రెడ్డి బీసం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ రాజేందర్ రెడ్డి జిన్నా, లక్ష్మణ్ రెడ్డి అనుగు, అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

బహ్రెయిన్‌లో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బెహ్రెయిన్‌లోని అండాలస్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి ఉత్సాహంగా వేడుకలు జరిపారు. ఉపాధ్యక్షుడు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాలతో ఏర్పడి, కేసీఆర్ పదేళ్ల పాలనలో అనేక అద్భుతాలు జరిగాయని తెలిపారు. ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చిన పేరు చూసి రాజకీయ కుట్రలతో కేసీఆర్, కేటీఆర్‌లపై నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి పేరు నేషనల్ హెరాల్డ్ కేసులో ఉన్న నేపథ్యంలో ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శులు మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తోందన్నారు. రైతులు కన్నీటి గాథలు చెబుతుంటే, పేదల ఇళ్లను అందాల పోటీల కోసం ధ్వంసం చేయడం దారుణమన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో డబ్బులేమన్నా అందాల పోటీలకు వేల కోట్లు ఎలా ఖర్చు చేశారంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు గుణపాఠం చెబుతున్న రోజు దగ్గరలో ఉందన్నారు. బీఆర్ఎస్ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడగలదని చెప్పారు. గల్ఫ్‌లో కూడా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు మహేష్ బిగాల ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో సంగేపు దేవన్న, ఉత్కం కిరణ్ గౌడ్, నాగుల లక్ష్మణ్, సంగేపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూజిల్యాండ్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు




న్యూజిలాండ్ లోని ఆక్లాండ్ నగరంలో "న్యూజిల్యాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ " ఆధ్వర్యంలో జై తెలంగాణ నినాదాలతో "తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుక"లను ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర సాధనలో ఆత్మార్పణం చేసిన అమరవీ-రులకు నివాళి అర్పించి, అమరవీరుల తల్లులకి మరియు తెలంగాణ ప్రజానీకానికి ఉద్యమ వందనాలు తెలియచేయడం జరిగింది.అసోసియేషన్ అధ్యక్షులు "కోదూరి చంద్రశేఖర్" అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇండియన్ కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ మోహన్ కుమార్ సేథి" ముఖ్య అతిధి గా హాజరై ప్రవాస తెలంగాణ ప్రజానీకానికి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోదూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత దేశానికి సుదూరాన ఉన్నప్పటికీ న్యూజిలాండ్ నేల మీద తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నెలకొల్పి భావి తరాలకి అందించడానికి సహృద్భావ వాతావరణాన్ని కల్పించి సహకరిస్తున్న న్యూజీలాండ్ ప్రభుత్వానికి , దేశ వాసులైన మౌరి సమాజానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు అలాగే ఈ మధ్య నూతనంగా ఆక్లాండ్ నగరం లో ఇండియన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని నెలకొల్పి కాన్సులేట్ సేవలని అందిస్తున్నందుకు నిండు సభలో ప్రత్యేక తీర్మానం ద్వారా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు సభలో కాన్సులేట్ జనరల్ తో పాటు అసోసియేషన్ కి విశేష సేవలు అందించిన గత కార్యవర్గ సభ్యులని సన్మానించి మెమెంటోస్ అందించడం జరిగింది.ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ బాల గారు సభకు విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు తెలిపిన ఈ కార్యక్రమం లో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు "పట్లోళ్ల నరేందర్ రెడ్డి,మేకల ప్రసన్న కుమార్ తో పాటు ప్రవాస భారతీయ ప్రముఖులైన శివ కిలారి,సత్యనారాయణ తట్టల, రాజేంద్ర ధరణికోట, ప్రదీప్ మేడసాని, రోహిత్ తమ్మినేని, లెజెండరీ మార్టగేజ్ ప్రతినిధులు, దయానంద్ కటకం,జగదీశ్వర్ రెడ్డి పట్లోళ్ల,విజేత యాచమనేని, శైలజ బాలకుల్ల, మధు ఎర్ర, శశికాంత్ గున్నల, లింగం గుండెల్లి, కావ్యా మాశెట్టి, వర్ష పట్లోళ్ల, స్వాతి గుడిమెళ్ళ,కిరణ్మయి పద్మ,విశ్వనాథ్ అవిటి,సందీప్ నాగుల,పవనకుమార్ చారుకొండ,సలీం మహమ్మద్,హరీష్ గోపాల్,మనోహర్ కన్నం,కిరణ్ కుమార్ కొమ్ముల,రమేష్ రెడ్డి రామిండ్ల,శ్రీరామ్ విజయ్,శ్రీనివాస్ గాజుల,ప్రమోద్ ఇరుగు,అనిల్ మెరుగు,రమేష్ ఆడెపు,రవి కుమార్ వట్టం,విజయకుమార్ రెడ్డి చింతిరెడ్డి తదితరుల తో పాటు పెద్దఎత్తున తెలంగాణ ప్రజానీకం హాజరయ్యారు.

# అల్లు అర్జున్ అట్లీ పైనే అందరి దృష్టి

పుష్ప – 2 చిత్రంతో సినిమా హద్దులను చెరిపేసిన అల్లు అర్జున్ ఇప్పుడు మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. అల్లు అర్జున్–అట్లీ సినిమాపై అధికారికంగా ప్రకటన రావడంతో అల్లు అర్జున్ ఫ్యాన్స్ సంతోషపడిపోతున్నారు. కోలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ 'సన్ పిక్చర్స్' అత్యంత భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చింది.. బన్నీ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ ఎఎ 22' పేరుతో చిత్రాన్ని ప్రకటించారు.

విజయ్ హీరోగా వరుసగా మెర్సల్, బిగిల్, తేరి చిత్రాలు చేసి తమిళ ఇండస్ట్రీలో హ్యాట్రిక్ కొట్టిన అట్లీ.. ఆ తర్వాత బాలీవుడ్‌కి వెళ్లి నటుడు షారుఖ్ ఖాన్‌తో జవాన్ తెరకెక్కించి అక్కడ కూడా సూపర్ హిట్ అందుకున్నాడు. అలా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటి గుర్తింపు తెచ్చుకున్న సౌత్ ఇండియా స్టార్స్ కలిసి ఒక ప్రాజెక్ట్ కోసం పనిచేస్తే రికార్డ్స్ ఏమైనా మిగులుతాయా..? అంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ చిత్రంకోసం అమెరికా వెళ్లిన అల్లు అర్జున్ అట్లీ కేవలం వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో మాత్రమే సమావేశం కాలేదు. స్పెషల్ మేకప్ ఎఫెక్ట్స్ ఆర్టిస్ట్‌లను కూడా కలిశారని వార్త. స్పెక్ట్రల్ మోషన్ అని ఓ కంపెనీని చూపించారు కదా! దాని కో ఫౌండర్ పేరు మైక్ ఎలిజల్డ్. 'హెల్ బాయ్ 2: ది గోల్డెన్ ఆర్మీ' సినిమాకు గాను ఆయనకు ఆస్కార్ నామినేషన్ కూడా లభించింది. 'అవెంజర్స్ ఇన్ఫినిటీ వార్' వంటి సినిమాలకూ ఆయన పని చేశారు. సో... అల్లు అర్జున్ సినిమాలో మేకప్‌కు ఇంపార్టెన్స్ ఉంటుందని తెలుస్తోంది, అట్లీ లాస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా 'జవాన్'. షారుఖ్ ఖాన్ ముఖానికి బ్యాండేజ్ తరహాలో కట్టి పేస్ కనిపించకుండా లుక్ మీద క్యూరియాసిటీ కలిగించారు. మరి,



ఈ సినిమాలో అల్లు అర్జున్ లుక్ ఎలా ప్లాన్ చేస్తున్నారో? హెల్ బాయ్ ఫేస్ గుర్తు ఉందా? ఆ తరహాలో విలన్ క్యారెక్టర్స్ ఏమైనా ప్లాన్ చేశారా? మైక్ ఎలిజల్డ్ అయితే ఇటువంటి కథను ఇప్పటి వరకు చదవలేదని అంటున్నారు. ఆయన మాటలు అంచనాలు మరింత పెంచాయి.

అల్లు అర్జున్ కొత్త సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెని ఎంపిక చేశారు. గ్రాండ్ ఇంట్రడక్షన్ వీడియోతో అధికారికంగా ప్రకటించారు. ఇందులో సూపర్ ఉమన్ వారియర్ తరహా పాత్రలో దీపిక కనిపించనున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ఈ సినిమాలో బన్నీ మూడు పాత్రల్లో కనిపించనున్నాడు. ప్రతి పాత్రకు ఓ హీరోయిన్ ఉంటుంది. దీపిక కాకుండా మృణాల్ ఠాకుర్, జాన్వీ కపూర్‌ని హీరోయిన్లుగా తీసుకోవాలని ఫిక్సయ్యారట.



# ఘనంగా జరిగిన అక్కినేని అఖిల్, జైనాబ్ వివాహం

టాలీవుడ్ యువ కథానాయకుడు అక్కినేని అఖిల్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. జైనాబ్ రవ్ జీతో కలిసి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వైభవంగా జరిగిన వేడుకలో ఏడడుగులు నడిచారు. గతేడాది నవంబర్‌లో వీరి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వివాహాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ వివాహ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ దంపతులు, దగ్గుబాటి ఫ్యామిలీ ఈ కార్యక్రమానికి విచ్చేసి, వేడుకకు మరింత శోభను చేకూర్చారు. అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున అక్కినేని, తల్లి అమల వ్యక్తిగతంగా పలువురు ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానించారు. తెలుగు రాష్ట్రాల సీఎంలను కూడా నాగార్జున దంపతులు స్వయంగా కలిసి ఆహ్వానించడం గమనార్హం.



# రాజాసాబ్ జోరు వచ్చేసింది..

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ రాజాసాబ్. హారర్ కామెడీ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో డార్లింగ్ జోడిగా ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. ఈ మూవీ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. కొన్ని రోజులుగా ఈ మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించింది చిత్రయూనిట్. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. అలాగే ఈనెల 16న ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాలను వెల్లడిస్తూ ప్రభాస్ కు సంబంధించి ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది.

ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యం ఉన్న కథలో నటిస్తుండడంతో ఇప్పుడు అందరి దృష్టి ఈ చిత్రంపైనే ఉంది. ఇందులో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలకపాత్ర పోషిస్తున్నారు. టాలీవుడ్ లో మారుతి సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. డైరెక్టర్ కాకముందు డిస్ట్రిబ్యూటర్, నిర్మాతగా పనిచేసాడు. అదే సమయంలో తనలో స్కిల్స్ ను డెవలప్ చేసుకోవడంతో డైరెక్టర్ గా అవకాశం వచ్చింది. ఇన్నాళ్లు తన మార్క్ ఎంటర్టైనర్ సినిమాలతో అలరించిన మారుతి రాజా సాబ్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాతో తన టాలెంట్ ప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. సో తప్పకుండా మారుతి రాజా సాబ్ తో హిట్టు కొట్టాల్సిందే అని రెబల్ ఫ్యాన్స్ అంటున్నారు.



# అత్యాధునిక వసతులతో ఇఐపిఎల్ కొత్త ప్రాజెక్ట్స్

**రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన రీతిలో ప్రాజెక్టులను నిర్మిస్తూ ఎంతోమంది కస్టమర్లను ఆకట్టుకున్న ఇఐపిఎల్ సంస్థ ఎన్నో ప్రాజెక్టులను చేపట్టింది. హైదరాబాద్‌లో ఆ సంస్థ చేపట్టిన ప్రాజెక్టులలో టామరిండ్, కార్నర్ స్టోన్ ప్రాజెక్టులు ఇప్పుడు నిర్మాణాలను పూర్తి చేసుకుంటున్నాయి.**

## టామరిండ్ @ నెక్నంపూర్

**టామరిండ్...** అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఇఐపిఎల్ టామరిండ్ పేరుతో కొత్త ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టులో తనదైన శైలిలో ఆవిష్కరించి, చక్కదనాన్ని సజావుగా మిళితం చేయడం ద్వారా టామరిండ్ ఆధునిక జీవనానికి కొత్త నిర్వచనాన్ని ఈ ప్రాజెక్టు అందిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణ శైలి, ఎన్నో సౌకర్యాలు మరియు సమకాలీన సౌకర్యాల యొక్క సామరస్య మిశ్రమాన్ని ఈ ప్రాజెక్టులో అందిస్తోంది, ప్రశాంతమైన ప్రకృతి వాతావరణంలో ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది.

**టామరిండ్ ప్రాజెక్టు హైలైట్స్:**

- **ప్రాజెక్ట్ పరిమాణం :** 3.5 ఎకరాలలో విస్తరించి ఉంది.
- **నివాస టవర్లు :** 3 ప్రత్యేకమైన టవర్స్ కలిగి ఉంది.
- **మొత్తం యూనిట్లు :** 359 నివాస ఫ్లాట్‌లను అందిస్తుంది.
- **భవనం ఎత్తు :** ప్రతి టవర్ జి ప్లస్ 14 అంతస్తులు

గరిష్ట సహజ కాంతి మరియు బహిరంగ వాతావరణం ఉండేలా 2 బెడ్ రూమ్‌లు, 2.5 బెడ్ రూమ్‌లు, 3 బెడ్ రూమ్‌లలో ఈ ప్రాజెక్టును కస్టమర్లకు అందిస్తున్నారు.




- **క్లబ్‌హౌస్:** వినోదం మరియు కమ్యూనిటీకి కేంద్రంగా పనిచేసే 20,000 చదరపు అడుగుల విశాలమైన క్లబ్‌హౌస్‌ను ఈ ప్రాజెక్టులో నిర్మించారు.
- **సౌకర్యాలు:** జిమ్, బాంకెట్ హాళ్లు మరియు స్విమ్మింగ్ పూల్‌తో ఇతర సదుపాయాలు ఉన్నాయి.
- **వినోద సౌకర్యాలు:** విస్తృత శ్రేణి ఇండోర్ మరియు అవుట్‌డోర్ క్రీడా సౌకర్యాలతో విస్తారమైన మైదానాలు.
- **ల్యాండ్‌స్కేపింగ్:** అలంకరించబడిన పరిసరాలు ప్రశాంతత మరియు వినోదానికి నిలయంగా కనిపిస్తాయి.కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా, నేటి అవసరాలకు ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వివరాలు కావాల్సిన వారు ఈ క్రింద అడ్రస్ లోసంప్రదించండి.

## కార్నర్ స్టోన్ @ పుప్పాలగూడ

పుప్పాలగూడ నడిబొడ్డున ఉన్న ఒక మైలురాయిగా, కొత్త గేటెడ్ కమ్యూనిటీకి చిరునామాగా ఇఐపిఎల్ సంస్థ నిర్మిస్తున్న కార్నర్‌స్టోన్ ప్రాజెక్టు నిలిచింది. ఆధునికమైన లగ్జరీ విలాసాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఔటర్ రింగ్ రోడ్ నుండి కొన్ని నిమిషాల దూరంలో, నగరం అభివృద్ధి చెందుతున్న సమీపంలో ఉన్న కార్నర్‌స్టోన్, సౌకర్యవంతమైన మరియు అనుసంధానించబడిన జీవనశైలిని కోరుకునే వారికి సరిపోయేలా ఉంటుంది. అత్యున్నత ప్రమాణాలతో నిర్మించబడిన కార్నర్‌స్టోన్ గృహాలు అందరినీ ఆకట్టుకునేలా ఉంటాయి.

**కార్నార్ స్టోన్ ప్రాజెక్ట్ హైలైట్స్ :**

9 ఎకరాల 33 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కార్నర్‌స్టోన్‌లో 10 టవర్లు ఉన్నాయి, ఒక్కొక్కటి 14 అంతస్తుల ఎత్తు, మరియు మొత్తం 989 అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. 2.5 బెడ్ రూమ్‌లు 1370 నుంచి 1460 స్క్వేర్ ఫీట్ వరకుఉంటాయి. 3 బెడ్ రూమ్‌లు 1620 నుంచి 2350 వరకు ఉంటాయి.

**ఈ ప్రాజెక్టులో ఎన్నో వసతి సౌకర్యాలు ఉన్నాయి.**

**•క్లబ్ హౌస్ •గ్రాండ్ ఎంట్రన్స్ లాబీ •యాంఫిథియేటర్, కిట్టి పార్టీ స్థలం •మినీ బాంకెట్ హాల్ •ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ •ఓపెన్ జిమ్ •టేబుల్ టెన్నిస్, స్పాజ్, టెన్నిస్ కోర్ట్ •ఏరోబిక్స్ •కిడ్స్ పూల్ •బిజినెస్ లాంజ్ •క్రికెట్ ప్రాక్టీస్ నెట్ •సెంట్రల్ లాన్ •ఎటిఎమ్ కోసం సదుపాయం •బిలియర్డ్స్, చెస్ / క్యారమ్స్, గేమింగ్ ఏరియా •బాస్కెట్ బాల్ ఇలా ఎన్నో వసతి సౌకర్యాలు ఇందులో కనిపిస్తాయి.** ఈ ప్రాజెక్టు వివరాలు కావాల్సిన వారు ఈ క్రింద అడ్రస్ లోసంప్రదించండి.




Plot No.17/18, Survey No.159, Narsingi Village, Gandipet Mandal, Hyderabad, Telangana 500075
Ph no. +91 9121555555, +91 9949155551

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

₹2.4 Cr
ONWARDS

Stay ahead of the traffic with effortless connectivity across the city

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall
2 mins from — Balanagar Metro Station
20 mins from — Hitech City
50 mins from — Airport

TG RERA: P02200008770

080 452 48944
asbl.in/landmark

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL LANDMARK
The Great Upgrade



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.

Scan this QR to enjoy the great upgrade!

₹2.4 Cr
ONWARDS

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770

